న్యాయం చేయండి..

మంత్రి పార్థసారథికి రైస్ పుల్లింగ్ బాధితుల వినతి

7

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

ఏలూరు
జిల్లా వార్తలు
5
ఆదివారం 12 ఏప్రిల్ 2026

ధాన్యం.. పండుగ!

ఆశాజనకంగా రబీ దిగుబడులు

- ఆరు మండలాల్లో కొనుగోళ్లు ప్రారంభం
- ఇప్పటివరకు 280 మెట్రిక్ టన్నుల సేకరణ
- ఆరుగురు రైతుల ఖాతాలకు చెల్లింపులు
- మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యం

ఏడుమర్రు మండలం ఆదివోలెనులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

పీఎర్ 126 రకం ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

టీమడేలు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి):పీఎర్ 126 రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నాణ్యమైన గోనె సంచులు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రావు ఉంగుటూరు ఎమ్మెల్యే వత్సమట్ల ధర్మరాజు ను కోరారు. టీమడేలు మండలం గుండుగొలను సొసైటీ వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేను కలిసి రైతు సంఘం నాయకులు ధాన్యం కొనుగోలు సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ లాభదాయకంగా ఉంటుందని రైతులు, కౌలు రైతులు పీఎర్ 126 రకం వరి పండన సాగు చేశారని, వివిధ కారణాలతో ఈ రకం ధాన్యాన్ని కొనుగోలు చేయమని చెబుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత రబీ సీజన్‌లో పీఎర్ 126 రకం ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం అమ్మిన సొమ్ములతోపాటు రవాణా కిరాయిలు, హమాలీ ఛార్జీలు సకాలంలో చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఏలూరు జిల్లా, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి):జిల్లాలో రబీ వరి ధాన్యం కొనుగోళ్లు ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగానే ఉండడంతో ధాన్యం సేకరణలో లక్ష్యాన్ని కాస్తంత ఎక్కువగానే నిర్ణీతించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాలకు చెల్లింపులు చేస్తున్నారు. జిల్లాలోని 123 రైతు సేవాకేంద్రాల ద్వారా రబీ ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఆదివారంతో ఆరు సంస్థానంగా 95 సహకార సంఘాలు, 19 డీసీఎంఎస్‌లు, 9 ఎఫ్‌టీవోల కొనుగోళ్లు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి నిడమర్రు, ఉంగుటూరు, దెందులూరు, టీమడేలు, ఆగిరిపల్లి, ముదినేపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు జిల్లాలో 13 మంది రైతుల నుంచి రూ.67 లక్షల విలువైన 280 మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. వీరిలో ఆరు గురు రైతులకు రూ.16 లక్షలను వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయింది.

మూడు లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం

జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనాల మేరకు ఈ ఏడాది రబీలో 3.69 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యాన్ని - మిగతా 8వ పేజీలో

అంగన్‌వాడీ కేంద్రాల్లో.. ఆరోగ్య భాగ్యం!

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వేసవిలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య భాగ్యం కల్పించేందుకు పోషణ పక్వాదా పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 9వ ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమాలు 23 వరకు కొనసాగుతాయి. చిన్నారుల పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధను వహిస్తూ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ఇంటింటికీ వివరించనున్నారు.

- 23 వరకు పోషణ్ పక్వాదా పక్షోత్సవాలు
- గర్భిణులు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ
- ప్రధానంగా పౌష్టికాహారంపై దృష్టి
- ఆట పాటలతో అవగాహన కార్యక్రమాలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలోని వివిధ సీడీపీవో కార్యాలయాల పరిధిలో 2226 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు పలు సూచనలు అంగన్‌వాడీ కేంద్రంగా అందివ్వనున్నారు. గర్భిణి అని తెలిసిన తర్వాత మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, చికిత్సాకి నియమాలు, ఇతర అంశాలను విశదీకరించనున్నారు. బాలింతలకు ఆరోగ్య జాగ్రత్తలను వివరిస్తారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పదార్థాలు, వివిధ ఆట వస్తువులతో పిల్లలకు అవగాహన కల్పిస్తారు. చిన్నారులు శారీరక, మానసిక ఇబ్బందులు లేకుండా ఎదిగేందుకు వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని సూచిస్తున్నారు. ఏడాది వయస్సు దాటిన నుంచి చిన్నారులకు ఎటువంటి పౌష్టికాహారం అందించాలి, టీకాలు, ఇతర ఆరోగ్య సంరక్షణ చర్యలపై హర్షిస్తూనే అవగాహన కల్పిస్తారు. పాక్షికంగా నిల్చు ఉనిన ఆహార పదార్థాలు ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని అవగాహన కల్పిస్తారు. తాజా - మిగతా 8వ పేజీలో

తంగెళ్లమూడిలో పోషణ్ పక్వాదాపై ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

అక్వా రైతుల్లో ఆందోళన

కలిదిండి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి):వాతావరణ మార్పులు, ఆకాల వర్షాలతో చెరువుల్లో ఆక్సిజన్ లోపించి రొయ్యలు చనిపోతుండడంతో ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసవిలో వానమి సాగుకు వాతావరణం అనుకూలంగా ఉండడంతో 15 వేల ఎకరాల్లో రొయ్యల సాగు చేపట్టారు. ఇటీవల తరచూ ఆకాల వర్షాలు కురుస్తుండడంతో రైతులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. నిరంతరాయంగా చెరువుల్లో ఏరియేటర్లు తిప్పుతున్నారు. ఉరురుగాలులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండడంతో అద్దె జనరేటర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో అదనపు వ్యయం ఆవుతోంది. ఇప్పటికే ఎకరానికి రూపెండు లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. కనీసం 100 కౌంట్ వస్తే రొయ్యలు పట్టుబడి చేసి గట్టెక్కుదామని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం గిట్టుబాటు ధర ఉన్నా వాతావరణం అనుకూలంగా లేకపంట చేతికి వస్తుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. ఆక్సిజన్ కొరత నివారణకు చెరువుల్లో నిరంతరాయంగా ఏరియేటర్లు తిరుగుతూ ఉండాలి. ఆక్సిజన్ ట్యాబ్లెట్లను అందుబాటులో ఉంచుకోవాలి. వైరస్ నోరికి రొయ్యలు చనిపోతుంటే వాటిని వెంటనే పట్టుబడి చేయాలి. చేపలకు వ్యాధులు సోకితే లాబ్‌లో పరీక్షలు జరిపించి మందులు వాడాలని మత్స్యశాఖ ఏడీ రవికుమార్ సూచించారు.

కలిదిండిలో రొయ్యలు చెరువులో తిరుగుతున్న ఏరియేటర్లు

జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి, జడ్పీ చైర్పర్సన్ పద్మశ్రీ, ఎమ్మెల్యే చంటి, జేసీ అభిషేక్ గౌడ

మహిళా విద్యాభ్యున్నతికి పూలే కృషి

- కలెక్టర్ వెట్రిసెల్వి .. కలెక్టరేట్‌లో జయంతి వేడుకలు

ఏలూరు సిటీ, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): సామాజిక సంస్కరణలతోపాటు మహిళా విద్యకు పాటుపడిన మహావ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని కలెక్టర్ కె.వెట్రిసెల్వి కొనియాడారు. జిల్లా వెనుకబడిన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన పూలే 200వ జయంతి వేడుకలను ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పూలే చిత్రపటానికి కలెక్టర్‌తోపాటు ఏలూరు, దెందులూరు ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), చింతమనేని ప్రభాకర్, జడ్పీ చైర్పర్సన్ పుంటా పద్మశ్రీ, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వెనుకబడిన వర్గాల విద్య మానవ హక్కులకోసం పూలే అలుపెరగని పోరాటం చేశారన్నారు. జేసీ అభిషేక్‌గౌడ, ఆర్డీవో రీజనల్ వైస్రాయ్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా దీనీ సంక్షేమశాఖ అధికారి నాగరాణి, టీసీ కార్పొరేషన్ తాడే పుష్పలత, సెట్‌వెల్ రీతేజా ప్రభాకర రావు, వర్తాకధారిణి పట్టాభి రామయ్య, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, వివిధ సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): నకిలీ జనన, మరణాల ధ్రువపత్రాలను జారీ చేశారంటూ ఏలూరు నగర పాలక సంస్థ జనన, మరణాల విభాగంలో పని చేస్తున్న ఇద్దరు ఉద్యోగులపై వచ్చిన ఫిర్యాదుపై పునర్విచారణకు డీఎంహెచ్‌వో డాక్టర్ యు.శోభ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 8న జారీ అయిన ఈ ఉత్తర్వులు శనివారం వెలుగులోకి వచ్చాయి. కార్పొరేషన్ జనన, మరణాల విభాగంలో సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు నిర్వర్తించిన ఓ ఉద్యోగి 89 నకిలీ జనన, 7 నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారంటూ నగరానికి చెందిన పి.శంకరబాబు గతేడాది డిసెంబరులో సంబంధిత జాబితాతో సహా తెలుపి ఫిర్యాదు చేశారు. ఇలా జారీ చేసిన బర్త్, నకిలీ జనన నర్రధికెట్ కు రూ.15 వేలు నుంచి రూ.25 వేల వరకు, నకిలీ మరణ ధ్రువీకరణ పత్రానికి రూ.50 వేలు నుంచి రూ.75 వేల వరకు సబ్ రిజిస్ట్రార్ వసూలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణకు డీఎంహెచ్‌వో కార్యాలయ పరిపాలనాధికారి, ఒక సొసైటీకల్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ సొసైటీకల్ ఆఫీసర్‌తో కూడిన బృందాన్ని అప్పటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నియమించారు.

ఈ క్రమంలో విచారణాధికారికి సహకరించేందుకు నియమితులైన సొసైటీకల్, అసిస్టెంట్ సొసైటీకల్ ఆఫీసర్‌పైన నకిలీ సర్టిఫికెట్ ఆరోపణలున్న సేవర్యంలో నకిలీ సర్టిఫికెట్ జారీకి బాధ్యులను తేల్చడానికి నిర్వహిస్తున్న విచారణ పారదర్శకంగా జరగే అవకాశమే లేదని పేర్కొంటూ ఏలూరుకు చెందిన గల్లా సునీల్ కుమార్ కలెక్టర్ వెట్రిసెల్వికి ఇటీవల ఫిర్యాదు చేశారు. నకిలీ జనన, మరణాల ధ్రువీకరణ పత్రాల జారీ ఆరోపణలు ఎదుర్కొంటున్న నగరపాలక సంస్థ సొసైటీకల్, అసిస్టెంట్ సొసైటీకల్ ఆఫీసర్లపై గతంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా, కార్పొరేషన్ బర్త్ అండ్ డెత్ సెక్షన్‌లో సబ్ రిజిస్ట్రార్లుగా పని చేసిన సమయంలో మొత్తం 145 నకిలీ జనన, 19 నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారంటూ సంబంధిత నకిలీల జాబితాను అందజేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని విచారణ కమిటీ నుంచి తొలగించి, అర్హులైన అధికారులతో పునర్విచారణ చేయించడంతోపాటు, నకిలీ సర్టిఫికెట్లను రద్దు చేయాలని సునీల్‌కుమార్ కలెక్టర్‌ను అభ్యర్థించారు. ఈ సేవర్యంలో కొత్తగా విచారణ కమిటీని నియ మిస్తూ, వారం రోజుల్లోగా సమగ్ర విచారణ నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పునర్విచారణ కమిటీకి డీఎంఏడీకే (జిల్లా లెప్రసీఎయిడ్స్‌డీపీ నియంత్రణాధికారి) డాక్టర్ లక్ష్మీనారాయణ, నూజివీడు డివిజనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.సుధ్యావతి నేతృత్వం వహిస్తారు. కమిటీకి సహకరించేందుకు కొత్తగా సొసైటీకల్ ఆఫీసర్ ఆనందకుమార్, అసిస్టెంట్ సొసైటీకల్ ఆఫీసర్ కిషోర్‌బాబులను నియమించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నగర పాలక సంస్థ ఎస్‌టీ, ఎఎస్‌టీలు ఇద్దరినీ ఈ నెల 13న పునర్విచారణ కమిటీ విచారించాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు. ఇంతకుముందు నిర్వహించిన విచారణను ఉపసంహరించుకుటున్నామని, ఆ మేరకు సంబంధిత విచారణ నివేదిక, రికార్డులు, సాక్ష్యాధారాలను పునర్విచారణా బృందానికి అందజేయాలని డీఎంహెచ్‌వో కార్యాలయ ఏఓను ఆదేశించారు.

జనన మరణాల లెక్క తేల్చండి!

- నకిలీ ధ్రువీకరణ పత్రాల జారీపై ఫిర్యాదు.. పునర్విచారణకు డీఎంహెచ్‌వో ఆదేశం
- నగర పాలకసంస్థ ఎస్‌వో, ఏఎస్‌వోలను రేపు విచారించనున్న అధికారుల బృందం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, నిరిపురం, విశాఖపట్నం)
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కోడు : 9666909050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)ను 9(1) నిబంధనలతో చదువుకుని (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకంతో భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకోనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తులు ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు సరియగు నిలింధనల దిగువ తెలుపబడినది.

ఋణగ్రహీత(లు) : శ్రీ కోరేటి సూర్యనారాయణ, తండ్రి : కె. గాంధీ, ఖరీదు నెం.9-1-60, 5వ వీధిలో, వెన్నవల్లి వారి పేట, ఏలూరు, ఏలూరు జిల్లా - 534001. వేరొక చిరునామా: శ్రీ కోరేటి సూర్యనారాయణ, తండ్రి : కె. గాంధీ, పార్వతి క్లీన్ హౌస్ -2, సమీప టి.నెం.5-36, కెకెఆర్ (స్కీ నిలీ, బ్లాక్ నం.01, వెంకటాపురం గ్రామం & గ్రామ పంచాయితీ, ఏలూరు, ఏలూరు జిల్లా - 534002. డిమాండ్ నోటీసు తేదీ: 25-10-2024

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేదీ.25-10-2024 నాటికి రూ.22,02,888/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేదీ.04-04-2026 నాటికి రూ.26,35,408.48 పై + తేదీ.05.04.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

సెక్యూర్డ్ ఆస్తి వివరములు:

రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.9238/2021, తేదీ.09.09.2021 ప్రకారం శ్రీ కోరేటి సూర్యనారాయణ గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: సెక్యూరు-ఎ: పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు బ్లాక్-1, వెంకటాపురం గ్రామ పంచాయితీ పర్వ నెర్సు నెం.132/2ఎ, 132/2బి & 132/3 లోని 6 ఆర్లకే ఎలిమ నెం.26/2006కుగల లే ఫైట్ నెం.ఎ 91, 92, 93 & 94 లోని 1166.66 చదరపు లేదా 975.46 చదరపు మీటర్ల స్థల విస్తీర్ణం ఏరియాలో 33.00 చదరపు లేదా 27.59 మీటర్ల అపార్ట్‌మెంట్ నంబర్ 102 మరియు అర్బర్లకు వాటా విస్తీర్ణంలో గల యూనిట్ ఆస్తి. హద్దులు: తూర్పు : 40 అలం వెడల్పు రోడ్డు - 84 అలుం, దక్షిణం : 40 అలం వెడల్పు రోడ్డు - 125 అలుం, పడమర : 60 అలం వెడల్పు రోడ్డు - 84 అలుం, ఉత్తరం : ఫ్లాట్ నెం. 90 & 95 - 125 అలుం.,

సెమీబుల్ (ఆపార్ట్‌మెంట్): సెమీబుల్-ఎ లోని భూమి నందు నిర్మించిన బ్లాక్ బి: బేసిమెంట్+2 లోని మూడవ అంతస్తు నందు మొత్తం రిజిస్ట్రేషన్ ఏరియా 800 చదరపు (కార్పెట్ ఏరియాలతో సహా) విస్తీర్ణంతో గల అరిసిన్ కాంక్రీట్ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.హెచ్-4 యూనిట్ ఆస్తి. హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై & ఫ్లాట్ నెం.జి-4, దక్షిణం : కారిడార్ & ఫ్లాట్ నెం.జి-4, పడమర : ఓపెన్ టు స్కై & ఫ్లాట్ నెం.ఇ-4, ఉత్తరం : ఓపెన్ టు స్కై

రిజర్వు ధర : రూ.14,00,000/- ధరావత్తు : రూ.1,40,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 29-04-2026 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: తేదీ:13-04-2026 నుండి 28-04-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయంది, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & బోల్డ్ ఫీల్డ్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలసిన.

గమనిక: ఆస్తి గల స్థితి ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క పోర్టల్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

తేదీ:04-04-2026, స్థలము: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చింతలపూడి మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్

చింతలపూడికి కొత్త మాస్టర్ ప్లాన్

- అధికారులకు ఎమ్మెల్యే రోషన్‌కుమార్ సూచన

చింతలపూడి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి):చింతలపూడి నగర పంచాయతీ మాస్టర్ ప్లాన్‌ను ప్రస్తుతం రోలు చేసుకున్న మార్పులతో సమాచారం చేసి కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని ఎమ్మెల్యే సొనాగి రోషన్‌కుమార్ ముునిసిపల్ అధికారులకు సూచించారు. 30 ఏళ్ల క్రితం రూపొందించిన మాస్టర్ ప్లాన్ వల్ల ప్రస్తుతం ప్రజలకు సరైన ఇంటి ప్లాన్‌లు ఇవ్వలేకపోతున్నారు. క్రాంప్ కార్యాలయంలో మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి శనివారం ఎమ్మెల్యే తాత మాస్టర్ ప్లాన్ పరిశీలించారు. ఈ మాస్టర్ ప్లాన్‌లో పంచాయతీ విస్తీర్ణం 12 కిలోమీటర్ల పరిధి మాత్రమే ఉంది. ప్రస్తుతం ఈ విస్తీర్ణం 40 కిలోమీటర్ల పరిధికి విస్తరించింది. మేజర్ మునిసిపాలిటీగా కూడా విస్తీర్ణం లేదని అధికారులు చెబుతున్నారు. ఇండస్ట్రియల్ జోన్ అని చూపించిన స్థలాల్లో ప్రస్తుతం ఇళ్ల నిర్మాణం జోరుగా - మిగతా 8వ పేజీలో

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, నిరిపురం, విశాఖపట్నం)
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కోడు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)ను 9(1) నిబంధనలతో చదువుకుని (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకంతో భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకోనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తులు ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు సరియగు నిలింధనల దిగువ తెలుపబడినది.

ఋణగ్రహీత(లు) : శ్రీ మాదా వెంకట్ రమణ, తండ్రి : శ్రీ మాదా వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ మాతృవా లక్ష్మీ నారాయణ, డి.నెం.74-8-20, ఫ్లాట్ నెం.102, సిరి అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. శ్రీ మాతృవా లక్ష్మీ నారాయణ, తండ్రి : ఎమ్. వరప్రసాద్, డి.నెం.31-51-5/1, బ్యాంక్ కాలనీ, యర్రాబాగర్ వీధి, తాడుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీ మాతృవా లక్ష్మీ నారాయణ, మెసర్స్ హీరం ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్, డి.నెం.74-8-20, ఫ్లాట్ నెం.102, సిరి అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా : శ్రీ మాతృవా లక్ష్మీ నారాయణ, మెసర్స్ హీరం ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్, డి.నెం.38-9-3/1, గంగాసమ్మ సూట్ దగ్గర, పడమర వీధి, కైకలూరు రోడ్డు, ఏలూరు టౌన్ & మున్సిపాలిటీ, ఏలూరు జిల్లా. శ్రీ మాదా ప్రభాకర్ కుమార్ (డైరెక్టర్ & హోల్డింగ్), తండ్రి : శ్రీ సోమేశ్వరరావు, డి.నెం.38-9-3/1, పద్మావతి వీధి, గంగాసమ్మ సూట్ దగ్గర, పడమర వీధి, కైకలూరు రోడ్డు, ఏలూరు టౌన్ & మున్సిపాలిటీ, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా : శ్రీ మాదా ప్రభాకర్ కుమార్ (డైరెక్టర్ & హోల్డింగ్), తండ్రి : శ్రీ సోమేశ్వరరావు, డి.నెం.38-9-3/1, పద్మావతి వీధి, గంగాసమ్మ సూట్ దగ్గర, పడమర వీధి, కైకలూరు రోడ్డు, ఏలూరు టౌన్ & మున్సిపాలిటీ, ఏలూరు జిల్లా. శ్రీ మాదా వెంకట్ రమణ తండ్రి : శ్రీ మాదా వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ మాతృవా లక్ష్మీ నారాయణ, డి.నెం.74-8-20, ఫ్లాట్ నెం.102, సిరి అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా : శ్రీ మాదా ప్రభాకర్ కుమార్ (డైరెక్టర్ & హోల్డింగ్), తండ్రి : శ్రీ సోమేశ్వరరావు, డి.నెం.38-9-3/1, పద్మావతి వీధి, గంగాసమ్మ సూట్ దగ్గర, పడమర వీధి, కైకలూరు రోడ్డు, ఏలూరు టౌన్ & మున్సిపాలిటీ, ఏలూరు జిల్లా. శ్రీ మాదా ప్రభాకర్ కుమార్ (డైరెక్టర్ & హోల్డింగ్), తండ్రి : శ్రీ సోమేశ్వరరావు, డి.నెం.38-9-3/1, పద్మావతి వీధి, గంగాసమ్మ సూట్ దగ్గర, పడమర వీధి, కైకలూరు రోడ్డు, ఏలూరు టౌన్ & మున్సిపాలిటీ, ఏలూరు జిల్లా. శ్రీ మాదా వెంకట్ రమణ తండ్రి : శ్రీ మాదా వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ మాతృవా లక్ష్మీ నారాయణ, డి.నెం.74-8-20, ఫ్లాట్ నెం.102, సిరి అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా : శ్రీ మాదా ప్రభాకర్ కుమార్ (డైరెక్టర్ & హోల్డింగ్), తండ్రి : శ్రీ సోమేశ్వరరావు, డి.నెం.38-9-3/1, పద్మావతి వీధి, గంగాసమ్మ సూట్ దగ్గర, పడమర వీధి, కైకలూరు రోడ్డు, ఏలూరు టౌన్ & మున్సిపాలిటీ, ఏలూరు జిల్లా.

డి